అంశం: 23

# ప్రకృతి వైపరీత్యాలలో మనం ఏం చేయాలి

**లక్ష్యం:**

1. ప్రకృతి వైపరీత్యాలకు గల కారణాలు, వాటి ప్రభావాన్ని తెలుసుకుందాం.
2. రక్షిత, సహాయ, పునరావాస కార్యక్రమాల్లో మనవంతు కర్తవ్యం నిర్వహిద్దాం.

**నేపథ్యం:**



భూకంపం, తుఫాను, వరదలు, సునామీ మొదలైన ప్రకృతి వైపరీత్యాలు మానవ నియంత్రణా పరిధికి ఆవల ఉన్నాయి. ప్రపంచవ్యాప్తంగా వివిధ దేశాలు, అనేక ప్రకృతి వైపరీత్యాలతో విధ్వంసానికి గురౌతున్నాయి. తీవ్రమైన ఆస్థి, ప్రాణ నష్టాలు జరుగుతున్నాయి. కొన్ని రకాల వైపరీత్యాలను ఎదుర్కొనడానికి, ముందుగా సిద్ధం కావటానికి మానవ చైతన్యం అవసరం. పునరావాస పనులు, ప్రథమ చికిత్స, ఆహారం, బట్టలు, మందులు, రక్షణ చర్యలు, ఆశ్రయం, మొదలైన అంశాల గురించి ప్రజలు తగినంత అవగాహన కలిగివుండాలి.

**పద్ధతి:**



1. గత 10 సంవత్సరాలలో భారతదేశంలో సంభవించిన వివిధ రకాల ప్రకృతివైపరీత్యాలకు సంబంధించిన సమాచారం సేకరించండి.
2. ప్రకృతి వైపరీత్యాలకు గల కారణాలు, వాటి ప్రభావాలపై సంబంధిత సమచారం సేకరించండి.
3. ప్రకృతి వైపరీత్యాలకు సంబంధించి ప్రజలు, అధికారులకు గల సంసిద్ధతను, స్పృహను తెలుసుకోండి.
4. ప్రకృతి వైపరీత్యాలు సంభవించిన తర్వాత నిర్వహించిన రక్షణ, సహాయ, పునరావాస కార్యక్రమాలను తెలుసుకోండి. సహాయ చర్యలలో ప్రజల భాగస్వామ్యం, ప్రభుత్వ, ప్రభుత్వేతర సంస్థల పాత్రను గురించి సమాచారం సేకరించండి.


## ముగింపు:

ప్రకృతి వైపరిత్యాలను మనం ఆపలేం. అయితే వరదలు, తుఫానులు, అగ్నిప్రమాదాలు, భూకంపాల వంటి ప్రకృతి వైపరీత్యాలు సంభవించడం వల్ల పర్యావరణం కలుషితమవుతుంది. అనేక రకాల రోగాలు ప్రబలుతాయి. మనుషులతో సహా జంతువులన్నీ కూడా రోగాల బారిన పడతాయి. కాబట్టి ఇలాంటి సందర్భాలలో మనం అప్రమత్తంగా ఉండడంతోపాటు ఇతరులకు సహాయ సహకారాలు అందించేందుకు సిద్ధంగా ఉండాలి. బట్టలు, ఆహార పదార్థాలు సేకరించి పంపడం, సేవాక్యాంపులలో పాల్గొనడం చేయాలి. ప్రకృతి వైపరిత్యాలు సంభవించినపుడు తీసుకోవలసిన జాగ్రత్తల పట్ల అవగాహన కలిగించడానికి ప్రయత్నం చేయాలి.

ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు 12 నుండి 15 సంవత్సరాల వయస్సు గల పిల్లలు చేపట్టగల సహాయ కార్యక్రమాలకు ప్రాధాన్యతనిస్తూ మీ అధ్యయనం పై ఒక నివేదిక రూపొందించండి.

## తదుపరి చర్యలు:

1. ప్రకృతి వైపరీత్యాలకు సంబంధించిన అనుభవాలు, కథలు, వార్తలను సేకరించి మీ తరగతిలోని విద్యార్థులతో పంచుకోండి.
2. ఏదైనా దుర్ఘటన జరిగిన తర్వాత నిర్వహించే సహాయ చర్యలపై మీ పాఠశాలలో నమూనా కార్యక్రమం నిర్వహించండి.



1999లో ఒడిశాలో సంభవించిన సూపర్ సైక్లోన్ వల్ల పదివేల మందికి పైగా ప్రజలు చనిపోయారు. ఎంతో విధ్వంసం జరిగింది. అక్కడి తీరప్రాంతంలో గల మడ అడవులను నరికివేయడం వల్ల ఇంతటి విపరీతమైన ప్రాణనష్టం, ఆస్తినష్టం జరిగింది.



ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారిచే ఉచిత పంపిణీ